# మూలకాలు - ప్రత్యేక అంశాలు

1. తేలికైన మూలకం ఏమిటి ?
జ. హైడ్రోజన్
2. తేలికైన వాయువు ఏది ?
జ. హైడ్రోజన్
3. తేలికైన జడవాయువు ఏది ?
జ. హీలియం
4. తేలికైన లోహం ఏది ?
జ. లిథియం
5. అత్యధిక సాంద్రత గల లోహం ?
జ. ఆస్మియం
6. ద్రవ రూప లోహం ఏది ?
జ. పాదరసం
7. ఉత్తమ విద్యుత్ వాహకం ఏది ?
జ. వెండి
8. ఉత్తమ ఉష్ణ వాహక లోహం ఏది ?
జ. రాగి
9. న్యూక్లియర్ రియాక్టర్ లో నియంత్రణ కడ్డీలను వేటితో చేస్తారు ?
జ. కాడ్మియం, బోరాన్
10. కాటనేషన్ సామర్థ్యం అధికంగా గల మూలకం ఏది ?
జ. కార్బన్
11. వజ్రం, గ్రాఫైట్ లు దేని యొక్క రూపాంతరాలు ?
జ. కార్బన్
12. అసంఖ్యాక సమ్మేళనాలను ఏర్పరిచే మూలకం ఏది ?
జ. కార్బన్
13. భూ వాతావరణంలో ఎక్కువగా ఉండే మూలకం ఏది ?
జ. నైట్రోజన్
14. మంట మండడానికి తోడ్పడే వాయువు ఏమిటి ?
జ. ఆక్సిజన్
15. మంటలను ఆర్పుటకు ఉపయోగపడే వాయువు ?
జ. కార్బన్ డై ఆక్సైడ్
16. కార్బన్ యొక్క సంపూర్ణ దహనం వల్ల విడుదలయ్యే వాయువు ?
జ. కార్బన్ డై ఆక్సైడ్
17. కార్బన్ యొక్క అసంపూర్ణ దహనం వల్ల విడుదలయ్యే వాయువు ?
జ. కార్బన్ మోనాక్సైడ్
18. కార్బన్ మరియు హైడ్రోజన్ లను కలిగిన సమ్మేళనాలను సాధారణంగా ఇలా పిలుస్తారు ?
జ. హైడ్రోకార్బన్స్
19. కార్బన్ , హైడ్రోజన్ మరియు ఆక్సిజన్ లను కలిగిన సమ్మేళనాలను సాధారణంగా ఇలా పిలుస్తారు ?
జ. కార్బోహైడ్రేట్స్
20. గనులలో వెలువడే ప్రమాదకరమైన వాయువు ?
జ. మీథేన్
21. బయో గ్యాస్ నందు ఉండే ప్రధానమైన వాయువు ?
జ. మీథేన్
22. గోబర్ గ్యాస్ నందు ఉండే ప్రధానమైన వాయువు ?
జ. మీథేన్
23. మార్ష్ గ్యాస్ అని పిలిచే వాయువు ?
జ. మీథేన్

IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com

24. సి.ఎన్.జి. లో ఉండే ప్రధానమైన వాయువు ఏది ?
జ. మీథేన్
25. ఎల్.పి.జి. లో ఉండే ముఖ్యమైన వాయువు ఏది ?
జ. బ్యూటేన్
26. ఎల్.పి.జి. అనగా ఏమి ?
జ. లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ద్రవీకృత పెట్రోలియం వాయువు)
27. సి.ఎన్.జి. అనగా ఏమి ?
జ. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సంపీడనం చెందించబడిన సహజ వాయువు)
28. విశ్వంలో అధికంగా ఉండే వాయువు ఏమిటి ?
జ. హైడ్రోజన్
29. నక్షత్రాలలో కేంద్రక సంలీనంలో వినియోగపడే వాయువు ఏమిటి ?
జ. హైడ్రోజన్
30. అత్యధిక ఋణవిద్యుదాత్మకత గల మూలకం ఏది ?
జ. ఫ్లోరిన్
31. త్రాగే నీటిలో ఫ్లోరిన్ అధికంగా ఉంటే వచ్చే వ్యాధి ఏమిటి ?
జ. ఫ్లోరోసిస్
32. ఫ్లోరోసిస్ నివారణకు ఉపయోగపడేది ఏమిటి ?
జ. చింత పండు (సిట్రస్ పళ్ళ రసం)
33. గాజు పరికరాలపై గుర్తులను పెట్టేందుకు ఉపయోగించే ఆమ్లం ఏది ?
జ. హైడ్రోఫ్లోరిక్ ఆమ్లం
34. బాణసంచాలో ప్రధానంగా వాడే లోహం ఏమిటి ?
జ. మెగ్నీషియం
35. విద్యుత్ స్తంభాలపై అమర్చే తీగలను ఏ లోహంతో తయారు చేస్తారు ?
జ. అల్యూమినియం
36. ఇసుకలో ఉండే అర్థ లోహం ఏమిటి ?
జ. సిలికాన్
37. కంప్యూటర్ చిప్ ల తయారీలో వాడే అర్థ లోహం ఏది ?
జ. సిలికాన్
38. సిలికా రసాయన నామం ఏమిటి ?
జ. సిలికాన్ డై ఆక్సైడ్
39. అగ్గిపుల్లల తలలో ఉండే మూలక పదార్థం ఏది ?
జ. ఎర్ర భాస్వరం
40. ఎలుకలను చంపుటకు వాడే విషపదార్థం ఏమిటి ?
జ. తెల్ల భాస్వరం లేదా జింక్ ఫాస్ఫైడ్
41. రబ్బరు టైర్లు మండించినపుడు వెలువడే వాయువు ఏమిటి ?
జ. సల్ఫర్ డై ఆక్సైడ్

Prepared By :
**PAVANI BHANU CHANDRA MURTHY**
SCHOOL ASST.(P.S) – ARMHS-PERALA
PERALA - CHIRALA - 9490385785
Contact at : bhanugkmaster@gmail.com

42. రసాయనాల రారాజు అని దేనిని అంటారు ?
జ. సల్ఫ్యూరిక్ ఆమ్లం
43. రబ్బరు వల్కనైజేషన్ లో ఉపయోగపడే మూలకం ఏది ?
జ. సల్ఫర్
44. నీటిని శుభ్రపరిచేందుకు వాడే వాయువు ఏది ?
జ. క్లోరిన్
45. దంతాలు మరియు ఎముకల తయారీలో గల ప్రధానమైన మూలకం ఏమిటి ?
జ. కాల్షియం
46. ఎముకలలో ఉండే ప్రధానమైన మూలకాలు ఏవి ?
జ. కాల్షియం మరియు ఫాస్ఫరస్
47. అసాధారణ ఎలక్ట్రాన్ విన్యాసం గల మూలకాలు ఏవి ?
జ. క్రోమియం మరియు కాపర్
48. మానవుడు తొలిసారిగా వాడిన లోహం ఏది ?
జ. రాగి
49. జుట్టుకు కృత్రిమ రంగు వచ్చేందుకు కారణమయ్యే మూలకం ఏది ?
జ. సల్ఫర్
50. సింధు ప్రజలకు తెలియని లోహం ఏది ?
జ. ఇనుము
51. త్రుప్పు అనగా వేటి మిశ్రమమం ?
జ. ఫెర్రిక్ ఆక్సైడ్ మరియు ఫెర్రిక్ ఆక్సైడ్
52. ఆల్నికో మిశ్రమం నందు ఉండే మూలకాలు ఏవి ?
జ. అల్యూమినియం, నికెల్ , కోబాల్ట్
53. గాల్వనైజేషన్ లో ఇనుము పై పూతగా వాడే లోహం ఏది ?
జ. జింక్ (యశదము)
54. నూనెల హైడ్రోజనీకరణం లో ఉత్ప్రేరకంగా వాడే లోహ మూలకం?
జ. నికెల్
55. ఇత్తడి వేటి యొక్క మిశ్రమం ?
జ. జింక్ మరియు రాగి
56. కంచు వేటి యొక్క మిశ్రమం ?
జ. తగరం మరియు రాగి
57. క్విక్ సిల్వర్ అని దేనిని అంటారు ?
జ. పాదరసం
58. అత్యధిక సాంద్రత గల ద్రవ మూలకం ?
జ. పాదరసం
59. పాదరసం ఇతర లోహాలతో కలవడం వల్ల వచ్చే పదార్థాలను ఏమంటారు ?
జ. ఎమాల్గమ్స్
60. జపాన్ లో మినిమటా వ్యాధికి కారణమయిన మూలక పదార్థం ?
జ. పాదరసం
61. థర్మామీటర్ లో పాదరసం వాడడానికి కారణం ఏమిటి ?
జ. ఉత్తమ వ్యాకోచ పదార్థం
62. కృత్రిమ రేడియో ధార్మికతను కూడా ప్రదర్శించని మూలకం ఏది ?
జ. సీసం
63. రేడియోధార్మిక పదార్థాలతో చేసే ప్రయోగంలో పదార్థాన్ని ఉంచే ఛాంబర్ చేయబడే లోహము ఏది ?
జ. సీసం
64. ఇస్త్రీ పెట్టె లో హీటింగ్ ఎలిమెంట్ ఏ పదార్థం ?
జ. నిక్రోమ్
65. పిచ్ బ్లెండ్ అనేది ఏ మూలకం యొక్క ఖనిజం ?
జ. యురేనియం
66. గాఢ ఆమ్లాలను రవాణా చేసే కంటైనర్ ల లోపలి భాగాలను లైనింగ్ చేయుటకు వాడే లోహం ఏది ?
జ. సీసం
67. మేడం క్యూరీ కనుగొన్న మూలకాలు ఏవి ?
జ. రేడియం మరియు పొలోనియం
68. రెండు సార్లు నోబెల్ బహుమతి పొందిన తొలి మహిళ ఎవరు ?
జ. మేడం క్యూరీ
69. ఈత కొలనులను శుభ్రం చేసేందుకు వాడే మూలక పదార్థం ఏమిటి ?
జ. బ్రోమిన్
70. ఫ్లోరిన్, క్లోరిన్, బ్రోమిన్ మరియు అయొడిన్ లను ఏమంటారు ?
జ. హాలోజన్లు
71. వేసవి ద్రవం అని ఏ మూలకాన్ని అంటారు ?
జ. గాలియం
72. ద్రవ రూప అలోహం ఏది ?
జ. బ్రోమిన్
73. ఉత్పతనం చెందే మూలక పదార్థం ఏది ?
జ. అయొడిన్
74. గ్లోబల్ అయొడిన్ డెఫిషియన్సీ డిజార్డర్ డే (జి.ఐ.డి.డి.డి.) ఎప్పుడు ?
జ. అక్టోబర్ 21
75. పి.పి.ఎం. అనగా ఏమిటి ?
జ. పార్ట్స్ పర్ మిలియన్
76. అత్యధిక ధన విద్యుదాత్మకత గల మూలకం ఏది ?
జ. సీజియం
77. త్వరగా వేడెక్కి, త్వరగా చల్లారే లోహము ఏది ?
జ. ప్లాటినం
78. సృష్టిలో అత్యంత కఠినమైన పదార్థం ఏది ?
జ. వజ్రం
79. మానవ శరీరంలో అత్యంత గట్టి పదార్థం ఏది ?
జ. ఎనామిల్
80. సోడియం ఆవిరి దీపాలు ఏ రంగులో కాంతిని ఇస్తాయి ?
జ. పసుపు

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

Prepared By :
PAVANI BHANU CHANDRA MURTHY
SCHOOL ASST.(P.S) – ARMHS-PERALA
PERALA - CHIRALA - 9490385785
Contact at : bhanugkmaster@gmail.com